# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమంలో అక్షరయాన్

సమ్మెట విజయ, హైదరాబాద్



2019 నించీ అక్షరయాన్ మహిళా రచయిత్రులను ఒక్కచోట చేరుస్తూ పలు కార్యక్రమాలు చేస్తున్న వాటిలో భాగంగా ఫిబ్రవరి 21వ తేదీన ప్రపంచ మాతృభాషాదినోత్సవం సందర్భంగా ఒక బృహత్తర కార్యక్రమంలో పాలుపంచుకుంది. ఉదయం 10.30కి బేగంపేట హరిత ప్లాజా హోటల్‌లో మహారాష్ట్ర ఫార్మర్ గవర్నర్ గౌరవనీయులు సి.హెచ్.విద్యాసాగర్‌రావుగారి నేతృత్వంలో 'అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫోరం' సారధ్యంలో నిర్వహింపబడుతున్న ఈ కార్యక్రమం 'మాతృభాషను గౌరవించటం అంటే మాతృభూమిని సత్కరించటమే" ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి.. మాన్యశ్రీ బండారు దత్తాత్రేయగారు, హర్యానా గవర్నర్, విశిష్ట అతిథి శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావుగారు.. ఫార్మర్ గవర్నర్.. మహారాష్ట్ర, గౌరవ అతిథి శ్రీ డా॥ఎస్.చెల్లప్పగారు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమీషన్ ఛైర్మన్ ఆత్మీయ అతిథులు పద్మశ్రీ అవార్డు గ్రహీతలు డా॥కూటికుప్పల సూర్యారావుగారు, డా॥పద్మజ రెడ్డిగారు, పంపకవి పురస్కారగ్రహీత జాతీయ సినీకవి శ్రీ సుద్దాల అశోక్‌తేజ, సతీమణి నిర్మల, అధ్యక్షులుగా శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మిగార్లు విచ్చేసారు. ఈ సందర్భంగా మాతృభాషకి వందనం తెలుపుతూ శ్రీ చందన, సాహితీతెలుగు పాటలను ఆలపించారు.వేదికపైకి అతిథులను పరిచయం చేసారు డా॥సమ్మెట విజయ.




అధ్యక్షోపన్యాసంలో అయినంపూడి శ్రీలక్ష్మి అక్షరయాన్ తరపున స్వాగతం పలుకుతూ అక్షరయాన్ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. గౌరవ అతిథి డా॥ఎస్.చెల్లప్పగారు తెలుగు భాష గొప్పతనాన్ని మాతృభాష ప్రాముఖ్యతని అద్భుతమైన ప్రసంగంలో వివరించారు. వివిధ ఉదాహరణలతో గిరిజనులను మాతృభాషద్వారా పైకి తీసుకురావడం గురించి చేసిన



ప్రయత్నాలను వివరించారు.

ఈ సందర్భంగా పంపకవి పురస్కారాన్ని స్వర్ణ కంకణం, మెమెంటో, శాలువ, నూతన వస్త్రాలతో శ్రీ సుద్దాల అశోక్‌తేజను, వారి సతీమణితో కలిసి సతీసమేతంగా ఘనంగా సత్కరించారు. శ్రీ విద్యాసాగర్ రావు గారు, శ్రీ బండారు దత్తాత్రేయగారు, ఇతర అతిథులు.

పురస్కార గ్రహీత శ్రీ సుద్దాల అశోక్‌తేజ గారు స్పందిస్తూ పంపకవి పురస్కారం తన బాధ్యతను



పెంచిందని, పంపకవి గొప్పతనాన్ని వారి పద్యాలలో వినిపించారు. శ్రీ విద్యాసాగరరావుగారికి తెలుగుభాష పట్ల మక్కువను విశదీకరించారు. తెలుగు భాష అమ్మలా తనలోకి అందరినీ స్వీకరించే పుష్పకవిమానంలాంటి భాష అని నొక్కి వక్కాణించారు. తన పాటల ప్రస్థానాన్ని సవివరంగా కొమురం భీముడో పాటవరకూ పాటలను పాడుతూ తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. విశిష్ట అతిథి శ్రీ విద్యాసాగరరావుగారు ప్రసంగిస్తూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఎందుకు జరుపు కుంటున్నామో వివరించారు. సుద్దాల అశోక్ తేజ కొమురం భీముడో పాట నేడు ప్రపంచమంతా వింటోందనీ, ఆ పాటను పాఠ్యాంశంలో పెట్టాలనీ సూచించారు. తదనంతరం డా॥కూటికుప్పల సూర్యారావు గారు వ్యాస మహర్షిని భగవద్గీతని గుర్తు చేస్తూ భంజన భీష్ముడు పద్యాన్ని అలవోకగా పాడుతూ కవుల గొప్పతనాన్ని తెలియజేయడమే కాక తెలుగు పద్యాలతో తెలుగు వెలుగులను పంచారు. వారు రచించిన తెలుగువీర లేవరా పుస్తకం ఆవిష్కరించబడింది. ఆ తరువాత అక్షరయాన్ రచయిత్రుల పుస్తకాల ఆవిష్కరణకూడా జరిగింది. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

పుస్తకావిష్కరణలు

1) తెలుగు వీరా మేలుకో ఖండికల సంపుటి
ఆచార్య డా॥కూటికుప్పల సూర్యారావు

2) కోనేటి రాయుడు
ముక్తేవి భారతి

3) యాత్రాదీపికలు
తెలంగాణలో గృహాలయాలు-గుంటూరు జిల్లా
పిఎస్ఎం లక్ష్మి-2

4) ప్రేమను ప్రేమించు
సుజల గంటి

5) దివ్యాంగ శతకము
డా॥గురజాడ శోభాపేరిందేవి

6) గులకరాళ్ళు
లలితవర్మ

7) మన తెలుగు
లక్ష్మి జన్ను

8) ఎమోషన్
ట్రియోలెట్ ఎక్స్‌ప్రెషన్స్
శ్రీ సుధాకోలోచన

9) సాహిత్య వ్యాస పద్మాలు
డా॥పి. పద్మ

10) అమృత వర్షిని
పులి జమున

11) సముజ్వల భారతి వజ్రోత్సవ భారతికి కవయిత్రుల కవితోత్సవ హారతి

12) పచ్చపచ్చని కథలు
వలిపేరామ్ చేతన్ (బాలకవి)